# మార్పుతో నేర్పు

రచన:
శ్రీ వై. వి. రాజారావు

(గత సంచిక తరువాయి)

ఆ సమయంలో అనుపమ రమేష్‌లు వొకరినొకరు వోమారు చూచుకొని నవ్వుకొన్నారు.

"ఏంట్రా రవీ నీకా అమ్మాయి గుర్తుందికా?" అడిగాడు రమేష్.

"ఆ గురుతులేకేంటి? బాగా గుర్తుంది. ఆ అమ్మాయి మరుపోస్తుందేమిటి? ఆ వేళ బాగా మాసిపోయి చిరిగి పోయిన, చావీచాలని దుస్తులు ధరించి వచ్చి శనిపీడ లాగా రగుల్కొని యెంతకీ వదలక మనల్ని పీడించిందే, ఆ అమ్మాయే కదూ?" అంటు అడిగాడు రవి రమేష్ వైపు చూస్తూ.

"అవును ఆ అమ్మాయె. అవిడ బీదరాలు. ఆవిడ పుట్టుకలోనే ఆవిడ తలిదండ్రులు మరణించారు. ఇంతలో తాను వుంటున్న వూరిలో పెద్ద యుద్ధం వచ్చింది. దాంతో హడలిపోయి ఆవిడ వొంటరిగా ఈ వూరు చేరుకొంది. ఎక్కడ ప్రయత్నించినా, పనులు దొరక లేదు. విధి యెదురు తిరిగింది. ఇక గత్యంతరం లేక పోయింది. పస్తులు పడి చావలేక, ఆలా భిక్షుకతెగా మారిపోయింది. ఈ విషయాలన్నీ ఆదే ఆ రోజు మనతో చెప్పింది. నీకు జ్ఞాపకం లేదా "అడిగాడు రమేష్!".

"ఆబ్బే లేకేం? అంతే కాదు వేరే విషయాలుకూడా యింకా బాగా గుర్తున్నాయి. ఆ వేళ నేనెంత వాదించినా వినక నీవు ఆవిడ చెప్పినదంతా శ్రద్ధగా విన్నావ్. ఆమెలోని, అంతరంగిక అందాన్ని అస్వాదిస్తున్నావని ఆ అమ్మాయి ఊర్వశి, తిలోత్తమ, భూతల రంభ అని ఆవిడ అందానికి మూర్ఛపోయి నూరు రూపాయల నోటును ఆవిడకి అందించడం కూడా (ప్రేమ బహుమానం) నాకు భాగా గుర్తుంది!" అన్నాడు రవి.

అది ప్రేమ బహుమానం కాదురా దద్దమ్మ ఆవిడ విషాద గాధ విని, నా హృదయం కరిగిపోగా, నేనిచ్చిన ధర్మం బ్రదర్! ధర్మం! "అన్నాడు రమేష్"!

"ఓహో అలాగా?".

"ఇంతకూ ఈ కధను పూర్తి చేయమంటావా? మానేయమంటావా?" అడిగాడు రమేష్!

"అయ్యో అదేంటండి! అలాగంటారు పాపం! కధను మంచి పైలా పచ్చీసులోనికి తీసుకొని వచ్చి యిప్పుడు వదలేసి పూరుకుంటే యెలాగా? ఆ కాస్త పూర్తి చేయండి!" అంది, అనుపమ రమేష్‌తో!

"అవును అది నిజమే!" అని రవివైపు తిరిగి యిలా అన్నాడు "అయితే వినరా బ్రదర్, అటుపై ప్రక్కనే కూర్చొన్న నీవు ఆవిడ చేతిలో వున్న దమాంతం లాక్కొ బోయావ్. ఆవిడ అంతటిలో వదలక బ్రతిమాలింది. నీవేమాత్రం వొప్పుకోలేదు. అమాంతం నోటును లాక్కొని ముందుకు పోబోయావ్. ఆవిడ అంతక ముందే కొద్ది రోజులుగా తిండిలేక పోవటం వల్ల దేహం నీరశించింది. మైకం క్రమ్ముకొచ్చింది. నోటు నివ్వనంది. నీవు విసురుగా తీసుకొని జరుసుగా రావడం వల్ల ఆవిడకు ఆదారం తప్పింది. మరుక్షణంలోనె ఆవిడ కిందకు పడ్డది. "అమ్మా" అంటు వొక్కసారి పోలి కేక పెట్టింది. అది రాత్రి 9 గంటల సమయం అనటం వల్ల ఆ ప్రాంతంలో యెవ్వరూ లేరాయె మరుక్షణంలోనే మనం ఆవిడ చెంత కెళ్ళాం!—

"ఆవిడ శరీరం రక్తమయమైంది. చెంతనున్న రాయి పైన పడుటమే అందుకు కారణం. నేను వెంటనే నా సిల్కు జబ్బానుండి, వో చిన్న అంచు చింపి ఆవిడ నుదురు పైన కట్టుకట్టాను. తరువాత యిద్దరూ చేరి ఆవిడ నా కారులోని కెక్కించాం. ఆ తరువాత ఆవిడ తెలివి తప్పి పడిపోయింది. కాని శ్వాశ లాడు తోందేది కాబట్టి భయంలేక పోయింది. అంతలోనే కారు యిల్లు చేరింది. నీవు మీ యింటికి నడచి వెళ్ళావు".

"అన్నట్లు, అడగటం మరిచా, ఆవిడకు ఆ వేళ గాయం తగిలిందిగా తరువాతేమయింది?" ఆత్రంగా అడిగాడు రవి.

"ఏం జరుగుతూంది? ప్రైవేటు డాక్టరును పిలిపించి ట్రీట్‌మెంట్ యిప్పించా! డాక్టర్ వచ్చి 2, 3 ఇన్‌జెక్షన్స్ యిచ్చేసరికి కాస్త నయమయింది. ఆ రాత్రంతా నేను మేల్కొని పరిచర్య చేయసాగాను. తెల్లవారు ఝామున 5 గంటలకు ఆవిడకు కాస్త తెలివ వచ్చింది. జరిగినదంతా వివరించి చెప్పాను. ఆవిడ మొదట్లో ఆశ్చర్య పడింది. తరువాత పరిస్థితి నరం చేసుకొంది! ఇదే రవి అసలు జరిగిన సంగతి! అంతే! అదిమాత్రం ఆనాటినుంచీ ఈ నాటివరకూ వో సంఘటనగానే నిలచిపోయింది". అన్నాడు రమేష్! అందరూ వో మారు నిట్టూర్పు విడిచారు. వో అయిదు నిముషాలు నిశ్శబ్దంగా గడచిపోయాయి.

మరీ, రమేష్ యిలా అన్నాడు. "కాదు రవీ, నీవీ మధ్య ఈ ఉర్లో వుంటున్నట్లు లేదే? ఎక్కడి కెళ్ళావ్. ఏంటి విశేషం?" అడిగాడు రమేష్.

''ఆ అవున్రా. చెప్పటం మరిచా. ఈ సంఘటన జరిగిన మురుసటి రోజు, అంటే సోమవారం తెల్లవారుఝామున 4 గంటలకు మా మేనత్తకు చాలా సిరియస్‌గా వుందని వైరొచ్చింది. అంచేత, ఆ వేళ 5 గంటలకు రైల్లో వాళ్ళ వూరెళ్ళాను గురువారం సాయంకాలం 6 గంటలకు రైల్లో తిరిగి వచ్చాను. ఆవిడకు కాస్త నయమయింది. ఇప్పుడు పూర్తిగా తగ్గిపోయి వుంటుంది.

''వెరీగుడ్! వున్నదొక సందేహం కాస్తా తీరిపోయింది. అసలు జరిగిందేమిటి యిప్పుడర్థమయింది. ఇందులో యెవరి తప్పులేదు అన్నాడు రమేష్''.

''ఏమిటా సందేహం?''

''అది తరువాత చెప్తాలె!''

''ఆ అవి సరేగానీ, ఇంతకూ ఆ అమ్మాయి యేమయింది చెప్పావుకాదు?''

''ఆ! అదె చెప్పబోతున్నా!''

''సోమవారం తెల్లవారి నేను మద్రాస్ వెళ్ళి కొన్ని ప్రత్యేక పరిస్థితుల్లో, బుధవారం 11 గంటలకు మద్రాస్‌లో నా మ్యారేజ్ జరిగిపోయింది!'' అన్నాడు రమేష్.

''ఆపరా చవటా? ఏమిటీ నీవు కూస్తూండేది? నీ మ్యారేజ్ జరిగిపోయిందా? ఎట్లా? అసలు జరగటానికి వీల్లేదు. అయినా యెంత పని జరిగింది? నీ ఆప్తమిత్రుడైన నాతో వొక్క మాటకూడా చెప్పకుండా నీ మ్యారేజ్ చేసుకొని నీ ఫూలిష్ బిహేవియర్ ఋజువుచేసుకొన్నావన్న మాట' రవి కోపంతో రమేష్‌కి చేయ్ చేశాడు.

''అందుకేరా డియర్ ఫ్రెండ్ ఎక్స్‌క్యూజ్ మి. కానీ అసలు జరిగిందిది. నేను మాద్రాస్ నుండి మంగళవారం నీ పేరుతో వైరిచ్చాను. కానీ, నీవు సోమవారం నుండి గురువారం వరకు ఈ వూరిలో లేవు. అందుచేత నీకు నా మ్యారేజ్ విషయం తెలియలేదు. కాబట్టి నీవు నా మ్యారేజ్‌కి రాలేకపోయావు. ఇప్పుడు చెప్పు. ఇందులో యెవరి తప్పుందంటావు?''

రవి యేమీ మాట్లడలేదు. ఇంతలో అనుపమ అందుకొని ''మీ కథ యింతకూ అంతం కాలేదు కాదండి. మీ కథ సుఖాంతమా? దుఃఖాంతమా' అంటు అడిగింది అనుపమ.

''ఏంటన్నావ్? మన కథ యెప్పటికీ జయప్రదమైన సుఖాంతమే! దుఃఖమన్నమాట మన డైరీలో నేలేదు చాలా నిస్సందేహంగా సుఖాంతమె మున్ముటికీ మంగళకరమైన సుఖాంతం!'' అంటూ జవాబిచ్చాడు రమేష్ ధీమంగా;

తరువాత రమేష్ రవి భుజంపైన చేయి వేసి చరుస్తూ యిలా అన్నాడు! ''ఏరా రవీ! సార్ యువర్ యిన్‌ఫర్మేషన్, అ నాటి బిచ్చకత్తెయే, ఈ నాటి నా బిలవడ్ వైఫ్ మిస్ ''అనుపమదేవి!'' అంటూ తన ప్రక్కన కూర్చొన్న ఆ అందాల అప్‌టుడేట్ ఫ్యాషనబుల్ గర్ల్‌ను చూపించాడు రమేష్!!!

రవి ఆ మాటలకు మూర్ఛపోయాడు!

రమేష్. అనుపమలు, రవిని యింటిలోనికి తీసుకొని వచ్చి టాక్సీని పంపేసి సపర్యలు చేయసాగారు! అంతే!





Manufacturing $\frac{3}{4}$ H.P. 20 H.P.—3 Phase RPM Motors 960, 1450 & 2890 Monoblock set 2 H P. to 20 H.P. 3 Phase $\frac{1}{2}$ HP. to 2 H.P

*Dealers in Madras City:*—UNITED AGENCIES
96, Arminian Street, Madras-1
POPULAR ELECTRICALS,
329, Thambu Chetty St., Madras-1

Sole Agents for Eastwhile Hyderabad & Maharashtra State, M/s. Vijai Agencie 24, Market Road, Secundarabad-3

*Agents for Cuddapah Dt:*—

M/S. V. S. REDDY & CO.,
4/192, Dr. Ayyaswami Pillai St.,
Cuddapah (A.P.)


Edited and Published by A. N. Raghavachar, No. 6-B. Murugesamudali Street Madras-1
Printed by R. Bakthavachalu Bharathamatha Press No. 39, Anderson St, Madras-1